


RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 304 శనివారం 14 డిశంబర్ 2024 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 304 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 SATURDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00



# నాకు అలాంటి మిత్రుడు ఉండడం సంతోషం కలిగించే విషయం: సీఎం చంద్రబాబు

## స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ విడుదల

అమరావతి: విజ యవాడలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యు మెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబా బు పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన అనం తరం ప్రసంగించారు. ఇవాళ అందరినీ చూస్తుంటే, ఒక కొ త్త చరిత్రకు శ్రీకారం చుట్టడా నికి ఇక్కడ సమావే శమ య్యాంఅనిపిస్తోందని అన్నారు. రాష్ట్ర దశ దిశను మార్చే స్వర్ణాంధ్ర విజన్-2047ను

4వ పేజీలో

# గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రమంత్రి కింజరాపు: మోదీ గ్రీన్ సిగ్నల్



అమరావతి: పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విమాన ప్రయాణికు లకు తీపి కబురు ఇచ్చారు. దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో కూడా ఉడాన్ యాత్రీ కేఫ్లను అందుబాటులోకి తీసుకుని రాను న్నట్లు ప్రకటించారు. విమాన ప్రయాణికల కోసం ఆహార పదార్థాలు, తినుబండారాలు, మంచినీళ్లు, టీ, కాఫీ, స్నాక్స్.. వంటివి ఇందులో అతి తక్కువ ధరలో విక్రయిం చడానికి ఉద్దేశించిన కేఫ్లు ఇవి. దశల వారీగా దేశంలోని అన్ని ఎయిర్పో ర్టులల్లో వీటిని ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయు డు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిపాద నలపై ప్రధామంత్రి నరేంద్ర మోదీ ఆమోదం తెలిపారని అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్లో భాగంగా ఈ ఉడాన్ యాత్రి తొలి కేఫ్ కోల్కతలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏర్పాటైంది. ఈ మధ్యాహ్నం దీన్ని కింజరాపు వర్చువల్ విధానంలో ప్రారంభి ంచారు. ఈ ఎయిర్పోర్ట్ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కొత్తగా లోగోను సైతం కేంద్రమంత్రి ఆవిష్కరించారు. 1924లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం దీన్ని నెలకొల్పింది.ఢిల్లీ రాజీవ్ గాంధీ భవన్లో భవన్లో

4వ పేజీలో

## ఒక యోగిలా ఉన్నారు...

# చంద్రబాబును చూస్తుంటే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తోంది: మంత్రి పయ్యావుల

### విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం: హాజరైన పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసల వర్షం




అమరావతి: విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఇవాళ స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విజన్-2047 డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల ప్రసంగిస్తూ... ఈ రోజు ఎంతో చారిత్రాత్మక దినం అని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్ ను నిర్దేశించే విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని, ఇందులో మనందరం భాగస్వాములం కావడం అదృష్టంగా భావించాలని తెలిపారు. “ఇవాళ చంద్రబాబు ఆవిష్కరించిన డాక్యుమెంట్ ఏదైతే ఉందో, అది కన్సల్టెంట్లు తయారు చేసిన పుస్తకం కాదు. దీనివెనుక చంద్రబాబు రాత్రింబవళ్లు పడిన శ్రమ ఉంది. సచివాలయంలో గంటల తరబడి ఉంటూ, భోజనం కూడా చేయకుండా, శాఖలవారీగా... ప్రజలకు ఏం కావాలన్నదానిపై ఆయన తన ఆలోచనలను విజన్ డాక్యుమెంట్ రూపంలో తీసుకువచ్చారు.చంద్రబాబు ఆలోచనలకు ప్రతిరూపమే ఈ విజన్ డాక్యుమెంట్-2047. దేశంలో విజన్ డాక్యుమెంట్లకు మూల పురుషుడు

4వ పేజీలో

# తెలంగాణ ప్రభుత్వం తొందరపడింది... అల్లు అర్జున్ అరెస్ట్ పై బొత్స వ్యాఖ్యలు

**సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్అరెస్ట్ సరికాదన్న బొత్ససున్నితమైన అంశాల్లో ఆలోచించి అడుగేయాలని హితవు**



అమరావతి:సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మృతికి హీరో అల్లు అర్జున్ ను బాధ్యుడ్ని చేస్తూ, అరెస్ట్ చేయడం సరికాదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడం ద్వారా ప్రభుత్వం తొందరపాటు చర్యకు పాల్పడిందని వ్యాఖ్యానించారు. గతంలో గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి పలువురు చనిపోయారని, ఆ ఘటనకు ఎవర్ని బాధ్యులుగా చేశారని బొత్స ప్రశ్నించారు. సున్నితమైన అంశాల్లో చర్యలు తీసుకునేటప్పుడు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆలోచించి అడుగేయాలని హితవు పలికారు.సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మృతి చెందడం బాధాకరమని, కానీ అధికారంలో ఉన్నవాళ్లు సంయమనం పాటించాలని సూచించారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యం ఉందని భావిస్తున్నట్టు బొత్స తెలిపారు.

# చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టింది: జగన్



అమరావతి:కూటమి ప్రభుత్వ దగా పాలనపై రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది అంటూ వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతులు ఇవాళ రోడ్డెక్కారని వెల్లడించారు. రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ కార్యకర్తలు, నేతలకు అభినందనలు తెలుపుతున్నానని జగన్ ట్వీట్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ నేతల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కేవలం ఆరు నెలల పాలనకే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టిందని స్పష్టం చేశారు. రైతన్నల ఆందోళనలను అడ్డుకోవడానికి చంద్రబాబు పోలీసులను ఉపయోగించుకుని పార్టీ నేతలపై, రైతులపై గృహ నిర్బంధాలకు దిగారని జగన్ ఆరోపించారు. అయితే ఈ బెదిరింపులకు వారు ఎక్కడా వెనకడుగు వేయకుండా తమ డిమాండ్లు వినిపించడం హర్షణీయమని పేర్కొన్నారు. “రైతులకు ప్రతి ఏటా రూ.20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని హామీ ఇచ్చారు... ఆ హామీని ఎందుకు అమలు చేయడంలేదని రైతులు ప్రశ్నించడం తప్పా చంద్రబాబు గారూ! ధాన్యం కొనుగోళ్లను మిల్లర్లకు, మధ్యవర్తులకు అప్పగించడంతో ప్రతి బస్తాకు రూ.300 నుంచి రూ.400 నష్టపోతున్నామని రైతులు నిలదీయడం తప్పా? పంటకు కనీస మద్దతు ధర అడగడం నేరమా? ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి తమపై అదనపు భారం మోపుతున్నారని రైతులు నిలదీయడం తప్పా? వారు తమ డిమాండ్లకు సంబంధించిన పత్రాలు కలెక్టర్లకు అందజేయకూడాదా? తీవ్రంగా నష్టపోతున్నా రైతులు ఇలా చేయకూడదని అడ్డుపడడం చంద్రబాబు రాక్షస మనస్తత్వానికి నిదర్శనం. మరోవైపు, నీటి సంఘాల ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్నారు. ఎంపీ అవినాశ్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారు? నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం ఎందుకు? మీకు నచ్చినవాళ్లను నామినేట్ చేసుకుంటే సరిపోతుంది కదా! నీటి సంఘాల ఎన్నికలను అప్రజాస్వామికంగా జరుపుతుండడాన్ని ఖండిస్తున్నాం. ఈ ఎన్నికలను వైసీపీ బహిష్కరిస్తోంది. రైతుల తరపున వైసీపీ పోరాటం కొనసాగిస్తుంది” అని జగన్ స్పష్టం చేశారు.

# అల్లు అర్జున్ అరెస్ట్ పై జగన్ స్పందన



అమరావతి: అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ వేదికగా జగన్ స్పందిస్తూ... హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిదని ఆయన అన్నారు. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ తన విచారాన్ని వ్యక్తం చేశారని... ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరిం చారని చెప్పారు. అయితే ఈ ఘటనకు నేరుగా ఆయనను బాధ్యుడిని చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్పై క్రిమినల్ కేసులు బనాయించి, అరెస్టు చేయడం సమ్మతం కాదని చెప్పారు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. మరోవైపు, బన్నీ అరెస్ట్ ను అంబటి రాంబాబు సహా పలువురు వైసీపీ నేతలు కూడా ఖండించారు.

# నా తొలి ప్రసంగం కంటే బాగుంది: ప్రియాంకగాంధీ ప్రసంగంపై రాహుల్ గాంధీ ప్రశంస



న్యూఢిల్లీ : లోక్ సభలో తన సోదరి ప్రియాంక గాంధీ చేసిన ప్రసంగంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక ప్రసంగం బాగుందని కితాబునిచ్చారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారన్నారు.ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి గెలిచారు. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంపై రాహుల్ గాంధీ పైవిధంగా స్పందించారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్ సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. విపక్షాల తరఫున ప్రియాంక గాంధీ చర్చను ప్రారంభించారు. ప్రసంగం సందర్భంగా ఆమె బీజేపీ, ఆరెస్సెస్పై తీవ్ర విమర్శలు చేశారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించిందన్నారు. కానీ లోక్ సభ ఫలితాల్లో పూర్తి మెజార్టీ రాకపోవడంతో బీజేపీ వెనక్కి తగ్గిందన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## అ'న్యాయ' వ్యాఖ్యలు!

అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ సమావేశంలో పాల్గొనటమే కాక, ఆ సందర్భంగా చేసిన పక్షపాత, అన్యాయపూరిత వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం. హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న వ్యక్తి రాజ్యాంగ స్ఫూర్తికి, భారతీయ శిక్షాస్మృతి సూత్రాలకు కట్టుబడి వ్యవహరించాలి. కానీ, నియమ నిబంధనలకు నీళ్లొదిలి, ఒక మతానికి అనుకూలంగా మాట్లాడడం, మరో మతాన్ని కించపరిచే, ద్వేషించే వ్యాఖ్యలు చేయడం కూడని పని. శేఖర్ కుమార్ యాదవ్ ఒక సాధారణ వ్యక్తో, ఒక మత సంస్థకు నాయకుడో అయివుంటే వేరే విషయం. ఆయన భారత రాజ్యాంగానికి లోబడిన విచక్షణతో, విలువలతో విధులను నిర్వహించాల్సిన ఉన్నత పదవిలో ఉన్నారు. తన ముందుకొచ్చిన వ్యాజ్యంలోని సాక్ష్యాధారాలను పరిగణించి, చట్టాల నిర్దేశాన్ని అనుసరించి, భారత రాజ్యాంగ స్ఫూర్తిని తలదాల్చి, తీర్పులివ్వాల్సిన గురుతర బాధ్యత ఆయనది. అలాంటి నిర్దేశిత విలువలను, విధానాలను తోసిపుచ్చి, వ్యక్తిగత ఇచ్ఛననుసరించి ప్రసంగాలు చేయడం ఎవరూ హర్షించనిది. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం%ౌ% అసలు ఏం జరిగిందో ఆ వివరాలు కావాలంటూ అలహాబాద్ హైకోర్టును ఆదేశించటం మంచి పరిణామం.ఈనెల ఎనిమిదో తేదీన అలహాబాద్ హైకోర్టులోని విహెచ్‌పి న్యాయవాదుల విభాగం అదే కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో జస్టిస్ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. విహెచ్‌పి ఒక మతాన్నే అజెండాగా తీసుకొని పనిచేస్తున్న సంస్థ. హిందూమతానికి సేవ పేరిట ఇతర మతాలను ద్వేషించటం, కించపరచటం వంటి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు బహిరంగంగానే పాల్పడుతోంది. దేశంలో అల్లర్లు సృష్టించటం, మత సామరస్యానికి భంగం కలిగించటం వంటి దుశ్చర్యలతో గతంలో ప్రభుత్వ నిషేధానికి గురైంది. సామరస్యమూ, సౌభ్రాతృత్వ భావనలూ లేని అలాంటి సంస్థ కార్యకలాపాల్లో న్యాయమూర్తి హోదాలో పాల్గొనటమే అభ్యంతరకరం. జస్టిస్ శేఖర్ యాదవ్ ఆ సమావేశంలో పాల్గొనటమే కాకుండా- రాజ్యాంగ విరుద్ధమైన వ్యాఖ్యానాలు చేశారు. చట్టం మెజారిటీ మతస్తుల భావాలకు అనుగుణంగా నడుస్తుందని, ఇతర మతాల వారు వారి పిల్లలను చిన్నప్పటినుంచి హింసాప్రవృత్తి పెరిగేలా పెంచుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ మాటలు న్యాయసంహిత స్ఫూర్తికి విరుద్ధం మాత్రమే కాదుబీ సాధారణ అర్థంలో కూడా న్యాయబద్ధం కానివి. పూర్తిగా ఒక పక్షం వహించి, మరో పక్షాన్ని ద్వేషించే మనస్తత్వంతో కూడినవి. ఒక న్యాయమూర్తి హోదాలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనకూడనివి.జస్టిస్ శేఖర్ యాదవ్ అసంబద్ధంగా. ఏకపక్షంగా మాట్లాడడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఒక కేసులో నిందితుడికి బెయిలును నిరాకరిస్తూ, 'ఆవు ఆక్సిజనును పీల్చి, తిరిగి ఆక్సిజన్‌ను వదిలే ఏకైక జంతువు' అంటూ వ్యాఖ్యానించారు. సత్యాసత్యాల పరిశీలన, శాస్త్రీయ నిరూపణల ఆవశ్యకత లేకుండానే ఇలాంటి వ్యాఖ్యలు చేయటం ఏమిటని అప్పట్లో పెద్ద చర్చే నడిచింది. ఈమధ్య కాలంలో ఇంకొందరు న్యాయమూర్తులు కూడా వ్యాజ్యాల్లోని నిజాలతో, నిర్ధారణలతో సంబంధం లేకుండా తమ వ్యక్తిగత నమ్మకాలను, అభిప్రాయాలనూ వ్యాఖ్యలుగా జోడించటం పరిపాటి అయింది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత హిందూత్వ అనుకూల వ్యాఖ్యలు చేయడం, మనుస్మృతి గొప్పదంటూ తలకెత్తుకోవడం కనిపిస్తోంది. న్యాయసూత్రాలతో సంబంధం లేకుండా న్యాయమూర్తులు ఏదోఒక పక్షం వైపు, వాదం వైపు నిలబడతారని బాహటంగానే తెలిసి వచ్చాక, వారి నుంచి నిష్పాక్షిక దృష్టిని, న్యాయాన్ని ఎలా ఆశించగలమన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఇప్పటికే వివిధ సందర్భాల్లో విలువలకు భిన్నమైన తీర్పులతో సంశయాలను రేకెత్తిస్తున్న న్యాయస్థానాలకు జస్టిస్ శేఖర్ యాదవ్ వంటి వారి తీరు మాయని మచ్చ. ఇలాంటి వ్యక్తులు న్యాయపీఠాలపై ఉంటే బాధితులకు న్యాయం దక్కుతుందన్న ఆశ సన్నగిల్లిపోతుంది. కాబట్టి సదరు న్యాయమూర్తిపై తగిన చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సిపిఎం లేఖ రాయడం సమంజసమైన చర్య. దరిమిలా జస్టిస్ శేఖర్ యాదవ్ ప్రసంగానికి సంబంధించిన అన్ని వివరాలూ పంపాలని సుప్రీంకోర్టు ఆదేశించటం సంతోషకరం. ఈ ధోరణుల పట్ల అత్యున్నత న్యాయస్థానం సమగ్ర పరిశీలన జరిపి, తగిన మార్గదర్శకాలు జారీ చేయాలి. న్యాయవ్యవస్థపై నమ్మకం సడలిపోకుండా చూడాలి.

# పేద రైతుల భూములను బ్రోకర్లు అమ్మేశారు

- అండగా నిలబడితే అభాండాలు వేస్తున్నారు
- రైతులు కోల్పోయిన భూములను తిరిగి రప్పిస్తాం
- టిడిపి జిల్లా కార్యదర్శి కొండ్రెడ్డి




మదనపల్లె డిసెంబర్ 13 రాయల్ జర్నలిజం:- పేద రైతుల భూములను బ్రోకర్లు అమ్మేశారు. వారికి అండగా నిలబడితే అభాండాలు వేసి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండ్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి మాట్లాడుతూ కురబలకోట మండలం, అంగళ్లు గ్రామంలో గత ఐదేళ్ల పాలనలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అండ చూసుకొని కొంతమంది బ్రోకర్లు పేద రైతుల భూములను అమ్మేసారని ఆరోపించారు. బాధిత రైతులు ఫిర్యాదు చేసినా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి గుప్పట్లో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఉండడంతో వారికి న్యాయం జరగలేదన్నారు. దీంతో రెచ్చిపోయిన బ్రోకర్లు బాధిత రైతులను భయాందోళనలకు గురి చేసి భూములను కాజేశారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎక్కడాలేని విధంగా అంగళ్లు ప్రాంతంలో భూ కుంభకోణాలు జరిగాయన్నారు. భూ కుంభకోణాల పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జరిగిన భూ ఆక్రమణలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళుతానన్నారు. బాధిత రైతులకు అండగా ఉంటూ వారి పొలాలను వారికి ఇప్పించేంత వరకు పోరాడుతానని స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఉచ్చులో ఉన్న కొంతమంది పోలీసులు, రెవెన్యూ అధికారులు పేద రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇక వారి ఆటలు సాగవని, ఇప్పుడున్నది తెలుగుదేశం ప్రభుత్వమని, ప్రతీ పేదవాడికి, ప్రతీ రైతుకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. పేద రైతులకు అండగా ఉన్న తనపై లేనిపోని ఆరోపణలు చేసినా, బురద జల్లినా పట్టించుకోనని తెలిపారు. కొంతమంది టిడిపి నాయకులే లోలోపల వైసీపీ ఎమ్మెల్యే కు, బ్రోకర్లకు అండగా ఉంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, వీటన్నింటినీ పట్టించుకోకుండా పేద రైతులకు అండగా ఉండి వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతానన్నారు. భూ భకాసురులు అధికారుల అండ చూసుకుని పేద రైతుల భూములపై కన్నేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో అందరికీ తప్పక న్యాయం జరుగుతుందని, గత ఐదేళ్ల లో ఆక్రమణలకు గురైన రైతుల భూములు వారికి దక్కేలా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో భూ బాధితులు రవి, ఆంజనేయులు, మునిస్వామి రెడ్డి, టిడిపి నాయకులు చంద్రారెడ్డి, నాగభూషణం, రమణప్ప లు పాల్గొన్నారు.

# రైతుకు సదుపాయం కల్పించాలి

## ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి



రాయల్ జర్నలిజం రాయచోటి డిసెంబర్ 13: అన్నమయ్య జిల్లా రాయిచోటి కలెక్టర్ ఆఫీస్ పరిధిలో ఈరోజు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి రైతుకు ఆర్టికల్చర్ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ ఆల్ ఇండియా కంపెనీ ఇన్సూరెన్స్ రైతులే భరించాలని తెలియజేయడంతో ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. అయితే ఈ అవకాశం డిసెంబరు 15కు మాత్రమే పూర్తి చేసుకోవాలని అధికారులు తెలియజేయడంతో మరి కొంతమంది రైతులకు అవగాహన లేక ఇంతవరకు చేసుకోవడం లేదు ఈ సదుపాయాన్ని పొడిగించాలని ఈరోజు జిల్లా జెసి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ అవకాశాన్ని కల్పించి రైతులకు మేలు చేసే విధంగా రైతు దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడి లేక మామిడి తోటలతో ఇబ్బంది పడిన రోజులు ఉన్నాయి అయితే మామిడి తోటలకు ఎకరాకు 2250 కట్టుకోవాలని అధికారులు చెబుతున్నారు మేము రైతు సంఘం గా కూటమికి ప్రభుత్వానికి ఒకటే విన్నపం తెలియజేస్తున్నాం రైతులు పెట్టిన పంటలు గిట్టుబాటు లేక మామిడి తోటలో ఆదాయం రాక మరి అప్పో సపోర్ట్ చేసి వేలన వేలు తోటలకు మందులు కొట్టి పెట్టుబడులు లేక ఇబ్బందికరంగా ఉన్నారు కనుక మేము రైతు సంఘం గా ఎకరాకు 500 తో కట్టించుకోవాలని ప్రభుత్వాలకు తెలియజేస్తున్నాం ఈ అవకాశాన్ని రైతులకు కల్పించి అగ్రికల్చర్ ఆర్టికల్చర్ అన్ని పంటలకు కూడా ఇన్సూరెన్స్ చేసి రైతులను ఆదుకోవాలని రవి సీజన్ స్టార్ట్ అయింది కనుక రైతులు పెట్టుబడులు లేక ఇబ్బందులు పడుతున్నారు రైతులకు ఆత్మహత్యలు ఆగాలంటే ప్రభుత్వం ఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉంది అని మేము ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం అయితే అన్నదాత సుఖీభవ కూడా ఈ నెల ఆఖరిలో వేస్తే రైతుకు ఎంతో మేలు జరుగుతుంది అని మేము రైతు సంఘం గా ప్రభుత్వాలకు తెలియజేస్తున్నాం ఈ అవకాశాన్ని రైతుల కూడా సకాలంలో ఇన్సూరెన్స్ చేసుకొని కులాలను కాపాడుకోవాలని రైతులకు అవగాహన లేనివారు రైతు భరోసాల దగ్గరికి పోయి ఆధార్ కార్డు అకౌంట్ బుక్ పట్టాదారు పాసుబుక్కులు అక్కడ అధికారులకు తెలియజేసి చేసుకోవలసిందిగా రైతులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు చెన్న కృష్ణ కూడా పాల్గొనడం జరిగింది

# విశాఖ బీచ్‌కు దీటుగా సూర్యలంక బీచ్ అభివృద్ధి



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 13: బాపట్ల జిల్లా లోని సూర్యలంక బీచ్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ స్థానిక శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ తో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అన్ని రంగాలతో పాటు పర్యాటక రంగం కూడా కుదేలయింది. రాష్ట్రంలో పర్యాటక రంగాన్నిఅభివృద్ధి చేస్తూ, దేశ విదేశాల నుంచి పర్యాటకుల్ని ఆకర్షించడానికి వీలుగా రాష్ట్ర పర్యాటక రంగాన్ని ముందుకు నడిపిం చడంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేసి, ఆర్థిక వృద్ధికి దోహదపడే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి పర్యాటకాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తిస్తూ జీవో విడుదల చేశారు. బాపట్లలోని సూర్యలంక బీచ్ ని విశాఖ బీచ్ స్థాయికి అభివృద్ధి చేయడానికి వీలుగా అనేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం కొన్ని సూచనలను మా దృష్టికి తీసుకుని వచ్చారు. పర్యాటకంగా అభివృద్ధి సంస్థ తరపున సూర్యలంక బీచ్ ని రాష్ట్రంలో అగ్రిగామి బీచ్ గా తయారు చేసేందుకు కృషి చేస్తాం. రంగాన్ని మరింతగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశ౦ కల్పిన ధ్యేయంగా పనిచేస్తాం. సరికొత్త ప్రణాళికలు రూపొందించనున్నాం. అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చి, ఆంధ్రప్రదేశ్ పర్యాటకానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు ఆధునిక సదుపాయాల కల్పన. పర్యాటకుల గమ్యస్థానాల దగ్గర సులభంగా అందుబాటులో ఉండే వసతుల ఏర్పాటు. యువతకు పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను సృష్టించడం. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ సూర్యలంక బీచ్ అభ్యర్థి కోసం కొన్ని ప్రణాళికలును పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ బాలాజీ కి అందజేశామని, సూర్యలంక అభివృద్ధికి వారు కృషి చేస్తారని మేము ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు, రైల్వే బోర్డు సభ్యులు అంగిరేకుల వరప్రసాద్ పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులు ద్వారానే భూ సమస్యల పరిష్కారం: తహసిల్దార్ శ్రీనివాసులు




లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం డిసెంబర్13: లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు గ్రామంలో మండల తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది . తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్యలను పరిష్కరించుకొనుటకు రెవెన్యూ సదస్సులు మంచి వేదికని తెలిపారు. మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ మీ భూమి- మీ హక్కు కార్యక్రమం క్రింద జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ప్రతి గ్రామం లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో భారీగా భూ ఆక్రమణలు జరిగాయని అందుకోసం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో ఫ్రీ హెూల్డ్, మ్యూటేషన్, 22ఏ, డీకేటీ రిసర్వే ఇతర రెవెన్యూ సమస్యల పైన దృష్టి సారించాలని, రెవెన్యూ సదస్సులో వచ్చినటు వంటి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాసులు గారితో పాటు, డి ఆర్ డి ఏ పిడి సత్యనారాయణ,మండల సర్వేయార్ మదన్ మోహన్, రెవెన్యూ సిబ్బంది మరియు రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ జయ రాములు, రామ్మోహన్ రెడ్డి, బాబు, సయ్యద్ మక్సూద్, ముక్తర్ అహ్మద్, ఓబులేసు, గ్రామ ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిడులపై దాడి హేయమైన చర్య

## "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు




రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 13: సమాజంలో జరిగే మంచి, చెడులను ప్రజలకు, ప్రభుత్వాలకు తెలియజేసే వ్యక్తులే మీడియా మిత్రులు అటువంటి మీడియా మిత్రులపై దాడులు చేయడం క్షమించరాని నేరమని "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. మీడియా ప్రతినిధుల పై దాడి చేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు తో కలిసి శుక్రవారం బాపట్ల తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. తెలుగు రాష్ట్రాలలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో టీవీ9 విలేకరిపై ప్రముఖ సినీ నటుడు దాడి చేయడం అదేవిదంగా పులివెందల నియోజకవర్గంలో వేముల మండల కేంద్రంలో న్యూస్ కవరేజ్ చేస్తున్న సాక్షి రిపోర్టర్ పై అక్కడ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. పార్టీలకు అతీతగా రాజకీయాలకు సంబంధం లేకుండా మీడియా మిత్రులు పని చేస్తారని ఎవరి మెప్పు కోసమో మీడియా ప్రతినిధులు పని చేయరనే విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. మీడియా మిత్రులు వారు పనిచేసే చేసే సంస్థకు వార్తలు అందించే యోచనతో కేవలం వార్తల సేకరణ కోసమే పనిచేస్తారే తప్ప ఏ ఒకరికీ వంత పలకడం చేయరనే విషయాన్ని గమనించాలన్నారు. తెలుగు రాష్ట్రాలలో మీడియా మిత్రులపై దాడి చేసిన వారిపై ప్రభుత్వాలు కటిన చర్యలు తీసుకోవాలని మీడియా మిత్రుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాలని కోరారు. తెలంగాణలో టీవీ9,ఆంధ్ర ప్రదేశ్ లో సాక్షి ప్రతినిధులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇకపై ఇటువంటి చెర్యలు పునరావృతం కాకుండా చూడవల సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రములో "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" కోశాధికారి బుర్రా ఆంజనేయులు, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, బండ్రెడ్డి గోపి, విన్నకోట శ్రీనివాసరావు, జోగి సువర్ణ, చల్లా శ్రీనివాసరావు మరికొందరు "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" సభ్యులు పాల్గొన్నారు.

# బన్నీ అరెస్టుతో భగ్గుమన్న అల్లు అర్జున్ ఫ్యాన్స్




రామసముద్రం.డిసెంబర్ 13 రాయల్ జర్నలిజం.ఉమ్మడి చిత్తూరు జిల్లా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విరణాల పవన్ కుమార్ శుక్రవారం ఆయన సంధ్య థియేటర్ దగ్గర ఈనెల 5వ తేదీన జరిగిన తొక్కిసలాటలో అల్లు అర్జున్ ను అక్రమ అరెస్టు చేశారంటూ అల్లు అర్జున్ అభిమానులు నిరసన తెలియజేశారు. అనంతరం ఆయనకు మధ్యంతర బెయిల్ రావడంతో అల్లు అర్జున్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు.అల్లు అర్జున్ అరెస్ట్ కావడంతో ఒక్కసారిగా షాక్ కి గురయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అల్లు అర్జున ఫ్యాన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వీరనాల పవన్ కుమార్ తో పాటు మదనపల్లి అధ్యక్షులు రాంజీ, అల్తాఫ్,అనంత్, హేమంత్, శ్రీనివాస్, వినోద్, అర్షద్, సయ్యద్ పాల్గొన్నారు.

# రోడ్డుపై ఒక్కసారిగా కుప్పకూలిన చింత చెట్టు : తప్పిన పెను ప్రమాదం



రామసముద్రం. డిసెంబర్ 13 రాయల్ జర్నలిజం: ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఏళ్ల నాటి ఓ చింత చెట్టు భారీ వృక్షం అనుకోకుండా ఒక్కసారిగా రోడ్డుపై కుప్పకూలింది. ఆ సమయంలో రోడ్డుపై ఎవరు రాకపోవడంతో భారీ పెను ప్రమాదమే తప్పింది. రామసముద్రం చెంబకూర్ రోడ్ కాళికాదేవి మరియు శనేశ్వర స్వామి ఆలయ సమీపాన రోడ్డు పక్కనే ఉన్న భారీ వృక్షము ఓ చింత చెట్టు రోడ్డుపై ఒక్కసారిగా కూలిపోవడంతో ఆ సమయంలో ఎవరు రోడ్డు పై రాకపోవడంతో భారీ పెను ప్రమాదం తప్పింది. అంతేకాకుండా ఆ చెట్టు కిందనే ఒక చిన్న బంకు సహాయంతో బజ్జీలు బోండాలు వేసుకుంటూ ఓ పేదవాడు జీవనం సాగిస్తున్నాడు అ సమయంలో వారు కూడా లేకపోవడం చాలా మంచిదే జరిగింది లేకపోతే వారికి కూడా తీవ్ర నష్టం జరిగేది. ప్రజలు విషయాన్ని రామసముద్రం ఎస్సై వెంకటసుబ్బయ్య కి తెలపగా వెంటనే తన బృందంతో ఆ వృక్షం కూలిన చోటుకి చేరుకొని జెసిబి సహాయంతో ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా అరక్షాలన్నీ పక్కకి తోయించాడు అప్పటికే అటువైపు ఎటువైపు ట్రాఫిక్ టు విల్లర్స్ కార్లు బస్సులు నిలిచిపోవడంతో ఆ చెట్టుని పక్కకు తోసేయడంతో ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఏదైతేనేం ఆ సమయంలో రోడ్డుపై ప్రజలు ఎవరూ రాకపోవడం ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఇకనైనా రోడ్డు పక్కలో ఉన్నటువంటి ఏళ్ల నాటి వృక్షాలను గమనించి సంబంధిత అధికారులు అలాంటి ఇబ్బందికరంగా ఉన్న వృక్షాలను వైదొలగించాలని వేడుకున్నారు. ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా సంఘటన జరిగిన తక్షణమే స్పందించిన ఎస్సై వెంకటసుబ్బయ్యకు తన బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



రామసముద్రం. డిసెంబర్ 13 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండలం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన వెంకటరమణ పోలీసుల కథనం మేరకు చెంబకూర్ ఈడికి పల్లె నల్ల చిన్నేపల్లి క్రాస్ వద్ద పుంగనూరు మండలం నేతిగుట్లపల్లె పంచాయితీ దిగవతాండ మిద్ద పల్లి గ్రామం కి చెందిన వెంకటరమణ (66)స%శీ% ఒక పని మీద తన మోటార్ సైకిల్ లో ఈనెల 8వ తేదీ వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా హాస్పిటల్ తరలించగా అక్కడ కూడా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ 12వ తేదీ గురువారం మృతి చెందారు. అతని కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదుతో రామసముద్రంఎస్ఐవెంకటసుబ్బయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆర్పిఎఫ్ జై జై ఆర్పిఎఫ్ జై శ్రీ కృష్ణదేవరాయ చిత్తూరు ప్రధాన కార్యదర్శిగా రాఘువ



పుంగనూరు.డిసెంబర్ 13 రాయల్ జర్నలిజం.పుంగనూరు జై ఆర్పిఎఫ్ జై జై ఆర్పిఎఫ్ జై శ్రీకృష్ణదేవరాయ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన దాసిరి రాఘవ రాయల్ గారికి హార్టీ కంగ్రాజులేషన్స్ మీరు ఇంకా బలిజ సంఘం కు ఎన్నో సేవలు అందించి మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షిస్తూ ఈరోజు పుంగనూరు పట్టణము నందు గోకుల్ సర్కిల్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణాసంచ పేల్చి మిఠాయిలు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో దాసరి రాఘవ రాయల్ మాట్లాడుతూ బలిజ సంఘం కోసం హర్నిశలు పనిచేస్తానని ఏ ఒక్క బలి సోదరునికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని సభాముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజవర్గ రాయల్ పీపుల్ ఫ్రంట్ కన్వీనర్ పోగల జనార్దన్ రాయల్ మాట్లాడుతూ రాయల్ పీపుల్ ఫ్రెండ్ వ్యవస్థాపన అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రాయల్ ఆధ్వర్యంలో దాసిర్ రాఘవ రాయల్ గారికి చిత్తూరు జిల్లా ఆర్పిఎఫ ప్రధాన కార్యదర్శిగా ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ నాయకులు నాన్న బాల కుమార్ ఆనంద రాయల్ యుగంధర్ రాయల్ పూల భాస్కర్ రాయల్ హంజప్ప రాయల్ ఆర్పిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అబద్దాలతో అధికారం లోకి వచ్చింది: మేరుగ నాగర్జున

## రైతులకు ఇస్తానన్న 20 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలి

## ప్రభుత్వం దళారులను మధ్యవర్తులుగా ఉంచి రైతులను మోసం చేస్తుంది







రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 13: రైతు సమస్యలపై పోరాటానికి ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి వేదికగా మారణందని బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి ఇంచార్జి మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆరు నియోజకవర్గాల సమన్వయకర్తలతో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో రైతులతో కలిసి కలెక్టర్ కు మెమొరండం ఇవ్వటానికి జన సందోహంతో తరలివచ్చారు. ఈ సందర్భంగా మేరుగ నాగర్జున మాట్లాడుతూ రాష్ట్వవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రైతులు మోసపోయారని రైతులుకు అన్యాయం జరుగుతుందని ఉద్దేశంతో వైసిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రతి జిల్లా కలెక్టర్ కి మెమొరండం ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం 20 వేల రూపాయలు రైతులకు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఒక ఎకరానికి రూ 12,500 ఇస్తానని చెప్పి రూ 13,500 ఇస్తుంటే రూ 2500 కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ప్రజలను నమ్మవలికించి కూటమి ప్రభుత్వం అబద్దాలతో అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే 20వేల రూపాయలు ఇస్తామని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. రైతులను కలిసి కలెక్టర్ కు మెమొరాండం ఇవ్వడానికి వస్తే పోలీసులు అడ్డుకోవటం హేయమైన చర్య అని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న 20 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని రెండు పంటలకు కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎక్కడ నష్టపోకుండా గోనే సంచులు ట్రాన్స్పోర్ట్ ఖర్చులతో కూడా కలిపి రైతుకు అందించామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర 1740 రూపాయలు ఉంటే దళారులు 1300 కొన్ని రైతులను మోసం చేస్తున్నారని దళారులను ప్రభుత్వం మధ్యవర్తులుగా ఉంచి రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. అన్నదాత కంట కన్నీరు మీకు తీవ్ర శాపంగా మారుతుందని దుయ్యబట్టారు. ఖరీఫ్ పంట అయింది. రబి కూడా ప్రారంభమైంది అయినా కూడా ప్రభుత్వం నుండి పెట్టుబడి సాయం అందలేదు. కనీసం ఎప్పుడు ఇస్తారు కూడా చెప్పడం లేదు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు తెచ్చి పంటలు పండిస్తే కనీసం మద్దతు ధర కూడా లభించడం లేదని అన్నారు. అకాల వర్షాలతో కల్లాలలో తడిసిన ధాన్యాన్ని కొనటంలో ప్రభుత్వం మీన వేషాలు లెక్కిస్తుంది. వర్షాలు వస్తాయని మందస్తు సమాచారం ఉన్న ప్రభుత్వం రైతులకు సహాయ పడటం లేదు. కల్లాలలో ఉన్న ధాన్యాన్ని తరలించడానికి గోనె సంచులు కూడా అందుబాటులో ఉంచలేదు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వివిధ ప్రాంతాలలో ధాన్యం తడిసి ముద్దయింది. జిల్లాలోని రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి, జిల్లాలోని ఆరు నియోజకవర్గాల ఇన్చార్జిలు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అందరి ఆరోగ్యం మా కూటమి ప్రభుత్వ ధ్యేయం



రాయల్ జర్నలిజం రాజమహేంద్రవరం,: ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే మానవ వనరులు సద్వినియోగం అయ్యి సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తిలక్ రోడ్డు లోని తన కార్యాలయంలో ఆయన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజమండ్రిలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్కచెక్కు కూడా ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల్లో ఇంతవరకు రాజమహేంద్రవరం సిటీ నియోజకర్గానికి సంబంధించి సుమారు రూ.40 లక్షలు సీఎం సహాయ నిధి నుంచి తాను తీసుకువచ్చి అందచేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. మరో రూ.60 లక్షలు పెండిరగ్ లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో అందచేస్తామని భరోసా ఇచ్చారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలు కల్పిస్తున్నామని, సిబ్బంది పనితీరు మార్చుకోవాలని హెచ్చరించామని, మొత్తంగా ఆసుపత్రి నుంచి ప్రక్షాళన చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంక్షేమ - అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, నాయకులు కడలి రామకృష్ణ, బుడ్డిగ రవి, కంటిపూడి రాజేంద్రప్రసాద్, పిల్లి శామ్, చెల్లుబోయిన సూర్య నారాయణమూర్తి, అజ్జరపు రమేష్, మామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు చేసిన అవమానంపై వివరణ ఇవ్వండి

## ప్రజ్ఞావంతుడు శకునిమామని సత్కరించుకుంటాం: ఎమ్మెల్యే నల్లమిల్లి....

అనపర్తి ( రాయల్ జర్నలిజం ) గతవారం అనపర్తి వైయస్సార్ సిపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైసిపి నాయకులు అంబేద్కర్ ని అవమానించే రీతిలో ప్రవర్తించడం గురించి నేను కొన్ని విమర్శలు చేయడం జరిగిందని దానికి ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి విమర్శన సారాంశాన్ని ఎత్తుకోకుండా అనవసర ప్రస్తావనలు తీసుకొస్తూ మాట్లాడటం బాధాకరమని రామకృష్ణారెడ్డి అన్నారు. అంబేద్కర్ కు అవమానం జరిగిందంటూ ఎమ్మెల్యే విమర్శించడం దానికి కాదని సూర్యనారాయణ రెడ్డి కౌంటర్ ఇవ్వడం జరిగిన ప్రక్రియలో భాగంగా శుక్రవారం రామకృష్ణారెడ్డి తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ మీకు ఇంత అద్భుతమైన భాషాపరిజ్ఞానం అందిస్తున్న శకునిమామని మేము కూడా గౌరవించుకోవాలి. వారి చేతివ్రాత అద్భుతం కాబట్టి వారి చేతిని పూజించుకోవాలి. అల్లసాని పెద్దన్న కవికి గండపెండేరం తొడిగినట్లు శకునిమామకి మేం కూడా గండపెండేరం తొడిగే ఆలోచనలో ఉన్నాం. మాకు సమయం ఇప్పిస్తే శకునిమామ ను తగురీతిన సత్కరించుకుని వారి ద్వారా మీ అంత కాకపోయినా ఎంతో కొంత విషయ పరిజ్ఞానాన్ని వారి నుండి నేర్చుకునేటందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.నేను మాట్లాడింది. జగన్మోహనరెడ్డి, సూర్యనారాయణరెడ్డి పోటోల మధ్య అంబేద్కర్ పోటో పెట్టి ఆ చిత్రపటంపైన రాజన్న రాజ్యం అని పెట్టి, క్రింద వైయస్సార్ సిపి అని పెట్టడం అనేది అంబేద్కర్ ని అవమానించడమే అని నేను మాట్లాడిన సారాంశం. నేను మాట్లాడిన కంటెంట్ ని వదిలిపెట్టి విషయాన్ని ప్రక్కదారి పట్టేలా మీరు మాట్లాడటం దుర్మార్గం. మీరు వర్ధంతి కార్యక్రమాన్ని ఏ విధంగా చేసారో ఒక వీడియో రిలీజ్ చేసారు. నవరత్నాల చిత్రపటం మధ్యలో అంబేద్కర్



చిత్రపటం పెట్టి మీరు వర్ధంతి కార్యక్రమం చేసినట్లు స్పష్టంగా చెపుతున్నారు. ఆ విధంగా చేయడం నూటికి నూరుశాతం అంబేద్కర్ ని అవమానించడమే అన్నారు.నవరత్నాల చిత్రపటంలో అంబేద్కర్ పోటో పెట్టి ఏవిధంగా కార్యక్రమం చేస్తారు? అంటూ ప్రశ్నించారు.దానికి సమాధానం చెప్పకుండా నేను అంబేద్కర్ పేరు సరిగా పలకలేదంటూ విషయాన్ని ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.మొదట మీరు మీ కార్యాలయంలో అంబేద్కర్ కి చేసింది అవమానమా? కాదా? అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఆడ లేక మద్దెలు ఓడు అన్నచందంగా నేను అంబేద్కర్ పేరు సరిగా పలకలేదని అని మీరు అభి యోగం చేస్తున్నారు. అన్ని విషయాలు బాగా తెలిసిన సకళ కళావల్లభుడి నుండి కొంత విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకుంటాం. అదే విధంగా గోపాలకృష్ణుడి దగ్గర నుండి వీరందరినీ సత్కరించుకోవలసిన భాధ్యత మాపై ఉంది. ముందుగా శకునిమామ చేత సమయం ఇప్పిస్తే వారి నుండి మొదలుపెడతాం. ఇక అనపర్తి సర్పంచ్ ని చీకటిగదిలో బంధించారంటూ మీరు మాట్లాడారు. ఒక్కసారి నియోజకవర్గంలో ఉన్న వైయస్సార్ సిపి ప్రజాప్రతినిధులు గత మూడున్నరేళ్ళుగా ఎలా ఉన్నారు ఈ ఆరు నెలల నుండి వారేవిధంగా గౌరవించబడుతున్నారో అనే విషయంపై చర్చకు సిద్ధమా?.మీరు మీ శ్రీమతి గారు తప్ప మిగిలిన ఏ ప్రజా ప్రతినిధులెవ్వరికీ గౌరవం అవసరం లేదనే పరిస్దితిలో చూసారు. శకునిమామ, మదనగోపా లుడు ఇద్దరూ మూడేళ్ళుగా అనపర్తి పంచాయితీలో ముఖ్యమైన సీట్లలో కూర్చుని సర్పంచ్ ని ఎక్కడో కూర్చోబెట్టి శకునిమామ ఆదేశించినట్లుగా సర్పంచ్ నడుచుకునేలా చేసిన మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. ఆర్చిలలో అనపర్తి సర్పంచ్ పేరు ఎందుకు వేయలేకపోయారు?. ఎందుకు వారికి గౌరవం ఇవ్వలేకపోయారు అంటూ నిలదీశారు. అంబేద్కర్ కి ఎందుకు అవమానం జరిగిందో వివరణ అడిగితే అది వదిలేసి విషయాన్ని ప్రక్కదారి పట్టించడం కోసం నా భాషా పరిజ్ఞానం మీద మీరు మాట్లాడుతుంటే మీరు సుత్తి సూర్యనారాయణరెడ్డో... నత్తి సూర్యనారాయణరెడ్డో అందరికీ అర్ధమైందన్నారు.అంబేద్కర్ ఆలోచనా విధానం గానీ, ఆయన రాజ్యాంగాన్ని రచించిన విధానాన్ని గానీ ఆయన జీవిత చరిత్ర గురించి గానీ నాతో చర్చించడానికి మీరు సిద్దమా అంటూ సూటిగా ప్రశ్నించారు.చర్చ సందర్భంగా మీరు ఎవరి సలహా తీసుకున్నా పర్వాలేదు. గూగుల్ సహాయం తీసుకున్నా పర్వాలేదు. ఏవిధంగా మీరు అంబే ద్కర్ గురించి చర్చకు వచ్చినా నేను సిద్ధంగా ఉన్నానన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..

ఏలూరురాయల్ జర్నలిజం, డిసెంబర్ 13 : పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా తీసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారి మోసాలకు ప్రజలు గురికాకుండా సమాజాన్నిజాగృతంచేసే బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాపోలీసు మరియు గ్రామదీప్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించనున్న స్టూడెంట్ అంబాసిడర్ పబ్లిక్ సేఫ్టీ ట్రైనింగ్ వర్క్ షాప్ ను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగతున్నాయన్నారు. సాంకేతికతను ఆసరాగా తీసుకొని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దానితోపాటు మనచుట్టూఉన్న సమాజాన్నికూడా జాగృతం చేయాలన్నారు. విద్యార్థి దశనుండి సైబర్ నేరాలపై విద్యర్థులు అవగాహన కలిగియుండి సమాజంలో మరింత మందికి తెలియజేసే అంబాసిడర్ లు కావాలన్నారు. ఇంటర్నెట్ ఆధారంగా జరిగే వ్యక్తిగత, ఆర్థిక, భద్రతాపరమైన నేరాలైన సైబర్ నేరాలపై ప్రతిఒక్కరిలో అవగాహన కలిగించాలన్నారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఓ.టి.పి లు చెప్పరా దన్నారు. యాప్, మెసేజ్ లింకులపై టచ్ చేయరాదన్నారు. సైబర్ నేరగాళ్ళు పంపే అనుమనస్పద కాల్స్, మెసేజ్, ఈ మెయిల్ లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటువంటి వాటిపై షుఎవతీ-షతీఱఎవ.స్త్ర.శీఏ.ఱఅ లో తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలన్నారు. మహిళలు చిన్నపిల్లలపై నేరాలకు విశృంకత పాశవికమైన ఆలోచన విధానాల వల్ల ఇటువంటివి చోటుచేసుకుంటున్నాయని వీటిని అరికట్టడం చట్టాల ద్వారానే కాక మనుషుల మనస్సుల్లో మార్పురావాల న్నారు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉంటాయని, అదే విధంగా బాల్యవివాహాలను చేసే వారిపై, ప్రోత్సహించేవారిపై కూడా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆకతాయలు వేధిస్తే వెంటనే అదుపుచేసేందుకు, మహిళలు, విద్యార్థినులకు రక్షణ కల్పించేందుకు అభయ మహిళా రక్షక దళాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు ఖచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై కూడా ముందస్తుగా తమ తల్లిదండ్రులకు అవగాహన పర్చడంతోపాటు సమాజంలో ప్రతిఒక్కరికి విద్యార్థులు అవగాహన పర్చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందుగా తమ తండ్రులతో హెల్మెట్ ధరింపచేసి సంబంధిత ఫొటోలను వారి తరగతి గదుల్లో లేదా పాఠశాల నోటీస్ బోర్డులో అమర్చడం ద్వారా మరింతమందిని చైతన్యపర్చవచ్చని ఎస్పీ విద్యార్థులకు హితవు పలికారు. అదే విధంగా దొంగతనాలు, ఇతర నేరాల అదుపుకు ప్రతి ఇంటిలోను కాలనీల్లోను సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోనే దిశగా కూడా విద్యార్థులు తమ తల్లిదండ్రుల ను, కాలనీవాసులను చైతన్య పరచాలన్నారు. ట్రాఫిక్ కు సంబంధించిన నిబంధనలను వాహనదారులు పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. ఈ రెండురోజులు అవగాహన కార్యక్రమంలో ఆయా కళాశాలలు, విద్యాసంస్థల నుండి ఎంపిక కాబడిన 150 మంది విద్యార్థులు శిక్షణలో తెలిపిన అంశాలను పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకొని తమ ద్వారా మిగిలిన వారికి అవగాహన కల్పించే దిశగా విద్యార్థులు కృషిచేయాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో గ్రామదీప్ సంస్థ నిర్వాహకురాలు డా. మనోహరి, భూమిక సంస్థ లీగల్ అడ్వయిజరు జి. అనుపమ, తెలుగు రాష్ట్రాల సోషల్ సర్వీస్ ప్రతినిధి కె. శాంతారామ్, ఎస్ ఇ ఆర్ పి ప్రతినిధి సి.ఎ. ప్రసాద్, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు, సైబర్ సెల్ ఎస్ఐ మధువెంకటరాజా, మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ వి. కాంతిప్రియ, స్పెషల్ బ్రాంచి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు, పలువురు పోలీస్ అధికారులు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాకు అలాంటి మిత్రుడు ఉండడం సంతోషం కలిగించే విషయం: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం ఆవిష్కరించామని వెల్లడించారు. “ప్రపంచంలోనే తెలుగుజాతిని నెంబర్ వన్ గా చేసేందుకు శుక్రవారం బీజం పడింది.. ఇది సాధ్యమే అని మరొక్కసారి చెబుతున్నా. ప్రజల తలరాతలను, భావితరాల భవిష్యత్ ను మార్చేదే ఈ స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్. నేను చాలా ఎన్నికలు చూశాను కానీ... 2024 ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. 1978 నుంచి నేను ప్రత్యక్షంగా ఎన్నికల్లో భాగస్వామినయ్యాను. అనేక ఎన్నికల్లో పోటీ చేశాను. కానీ 2024లో 93 శాతం సక్సెస్ రేటుతో, 57 శాతం ఓట్లు పడిన ఏకైక ఎన్నికలు నా జీవితంలో మొదటిసారి చూశాను. ప్రజల్లో ఆనాడు ఉన్న వాస్తవ పరిస్థితులను పవన్ కల్యాణ్ గారు అప్పుడే గమనించి ఒక మాటన్నారు. ఆ మాట నేనెప్పుడూ కూడా మర్చిపోలేను. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేక ఓట్లు చీలడానికి వీల్లేదు... కలిసి ఉంటే బలం ఉంటుంది... కలిసి పనిచేద్దాం అని స్పష్టమైన వైఖరి ప్రదర్శించి, ఆ మేరకు కలిసి నడిచిన వ్యక్తి పవన్ కల్యాణ్. 2014లోనూ, 2024లోనూ చూశాను... నాకేం వస్తుంది అని కాకుండా... రాష్ట్రానికి ఏం మేలు జరుగుతుంది అని ఆలోచించి పవన్ కల్యాణ్ పూర్తిగా సహకరించారు. అలాంటి ఒక మంచి మిత్రుడు ఉండడం చాలా సంతోషదాయకం. రాజకీయాల్లో నాకు ఎంతో అనుభవం ఉంది... నాలుగోసారి ముఖ్యమంత్రిని... కానీ గత ప్రభుత్వ హయాంలో ఎందుకంత విధ్వంసం జరిగిందో నాకు అర్థం కాలేదు. అన్ని ఇబ్బందులు ఎదుర్కొని, ఒక్కొక్క అడుగు వేస్తూ రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తున్నాం. కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తయిన వెంటనే... విజన్-2047 డాక్యుమెంట్ ను తీసుకువచ్చి తెలుగుజాతిని భారతదేశానికి అంకితం చేశామంటే అది మా అకుంఠిత దీక్షకు నిదర్శనం. ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక శక్తిమంతమైన దేశంగా తయారవుతోంది. 2047లో మనం 100 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటుంది. అప్పటికల్లా మన దేశం ప్రపంచంలో ఒక అగ్రదేశంగా ఉండాలన్న ఉద్దేశంతో వికసిత భారత్-2047 కార్యాచరణను ప్రధాని మోదీ రూపొందించారు. ఆ మేరకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే మనం ఈ రోజు స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువచ్చాం. మోదీ, మనందరి ఆలోచన భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ గా ఉండాలి. ఈ క్రమంలో... ఏపీతో పాటు తెలుగుజాతి కూడా ప్రపంచంలో నెంబర్ వన్ గా ఉండాలనేది మా సంకల్పం. నేను గానీ, పవన్ కల్యాణ్ గానీ కోరుకునేది అదే. ఇవాళ మన తలసరి ఆదాయం 3 వేల డాలర్ల కంటే తక్కువ. 2047 నాటికి 42 వేల డాలర్లు తలసరి ఆదాయం లభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పవన్ కల్యాణ్ చెప్పినట్టు... ఇంతకుముందు హైదరాబాద్, సికింద్రాబాద్ రెండే నగరాలు ఉండేవి. హైదరాబాద్ నగరం పశ్చిమ ప్రాంతానికి వెళితే ఎక్కడ చూసినా రాళ్లు, గుట్టలే ఉండేవి. ఆ గుట్టల్లో నేను భవిష్యత్ నగరాన్ని చూశాను. ఆ మేరకు 25 సంవత్సరాల్లో ప్రపంచస్థాయిన నగరం అవుతుందని భావించి, ఆ దిశగా రూపకల్పన చేశామంటే అదీ ఆనాటి విజన్ ప్రభావం. పవన్ కల్యాణ్ ఎప్పుడూ అంటుంటారు... సార్, మేమందరం అక్కడ రాళ్లు చూశాం... మీరు మాత్రం ఒక విజన్ చూశారు అని. అవును... ఆ రోజు అందులోనే నేను ఒక సింగపూర్ చూశాను, ఒక దుబాయ్ ని చూశాను, న్యూయార్క్ సిటీని చూశాను. అలాంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేం అని భావించి, అంచెలంచెలుగా అభివృద్ధి చేశాం. ఇవాళ హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం లభించే రాష్ట్రంగా ఉందని గర్వంగా చెప్పగలుగుతున్నాం. మేం ఆనాడు వేసిన పునాదే అందుకు కారణం” అని చంద్రబాబు వివరించారు.

# గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రమంత్రి కింజరాపు: మోదీ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటైన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విమానాశ్రయాల్లో ఆహార పదార్థాలు, టీ, కాఫీ, ఇతర స్నాక్స్ అధిక రేటుకు విక్రయిస్తోన్నారంటూ ప్రయాణకుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఈ ఉడాన్ యాత్రి కేఫ్ కాన్సెప్ట్‌ను తెర మీదికి తీసుకొచ్చామని కింజరాపు వివరించారు.అందుబాటులో ఉండే ధరలతో ఈ కేఫ్‌లల్లో ఆహార పదార్థాలు లభిస్తాయని చెప్పారు. విమానాశ్రయాల్లో డిపార్చర్ పాయింట్ల వద్ద ఈ కేఫ్‌లు ఏర్పాటవుతాయని అన్నారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఎయిర్‌పోర్ట్‌ను ముద్రించిన ప్రత్యేక పోస్టల్ స్టాంప్, నాణేలను ఈ నెల 21వ తేదీన విడుదల చేస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.ఈ ఎయిర్‌పోర్ట్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలను రూపొందించాలంటూ అధికారులను ఆదేశించానని అన్నారు. కోల్‌కత ఎయిర్‌పోర్ట్ శతాబ్ది ఉత్సవాలను మూడు నెలలపాటు నిర్వహిస్తామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. మెట్రో నగరాలతో పాటు ఓ మోస్తరు నగరాలకూ విమానాశ్రయాలను విస్తరించాలనేది ప్రధాని మోదీ సంకల్పమని, అందులో భాగంగానే ఉడాన్ పథకాన్ని అమలు చేస్తోన్నామని చెప్పారు.

# చంద్రబాబును చూస్తుంటే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తోంది: మంత్రి పయ్యావుల

(మొదటి పేజీ తరువాయి)

